ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -205 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం 3 నవంబర్ 2025



# మన మహిళలు విశ్వవిజేతలు

## ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్

### ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగులతో గెలుపు

### షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో -ఐసీసీ 2025 మహిళల వన్డే వరల్డ్‌కప్






**ముంబయి నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**

స్వప్నం సాకారమైంది. మహిళల క్రికెట్‌కు మరో అగ్రజట్టు వచ్చేసింది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ చాంపియన్‌గా భారత్ అవతరించింది. 2005, 2017లో ఊరించిన ఐసీసీ ప్రపంచకప్‌ను మనోళ్లు 2025లో పట్టేశారు. భారత మహిళల జట్టుకు ఇదే తొలి ఐసీసీ ప్రపంచకప్ టైటిల్ విజయం.అమ్మాయిలు సాధించారు. అందని ద్రాక్ష అనుకున్న ఐసీసీ ప్రపంచకప్ టైటిల్‌ను దక్కించుకున్నారు. ఈ జట్టుతో విజేతగా నిలువటం సాధ్యమేనా అనుకునే దశ నుంచి భారత మహిళల క్రికెట్ దశ దిశను మార్చుతున్న జట్టు ఇదే అనే స్థాయికి హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం ఎదిగింది. తొలిసారి టైటిల్ పోరుకు చేరుకున్న దక్షిణాఫ్రికా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. షెఫాలీ వర్మ (87, 2/36), దీప్తి శర్మ (58, 5/39) బ్యాట్‌తో, బంతితో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అద్భుత ప్రదర్శన చేశారు. షెఫాలీ, దీప్తి అర్ధ సెంచరీలతో తొలుత 298 పరుగుల భారీ స్కోరు చేసిన భారత్.. వికెట్ల వేటలో ఆ ఇద్దరి మాయాజాలంతో దక్షిణాఫ్రికాను 246 పరుగులకు కుప్పకూలింది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. 2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్ చాంపి

2లో.

## రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్
- ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- కొలాయత్ జాతర నుంచి తిరిగి వస్తుండగా ఘటన
- ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి



2లో.

## నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

- ఇబ్రహీంపట్నంలోని నివాసంలో అదుపులోకి తీసుకున్న సిట్
- భారీ పోలీసు బందోబస్తు మధ్య నాటకీయ పరిణామాలు
- రాజకీయ కక్షతోనే తనను ఇరికించారన్న జోగి రమేశ్
- ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన జోగి అరెస్టు

ఇబ్రహీంపట్నం **నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**
నకిలీ మద్యం కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అరెస్టు చేశారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో ఈరోజు ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు ఏపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. ఈ రోజు ఉదయం భారీ పోలీసు బలగాలతో సిట్ అధికారులు జోగి రమేశ్ ఇంటికి చేరుకున్నారు.

మిగతా 2లో.



## సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

### ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లినరాకెట్
- భారత నావికాదళానికి చెందిన
- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



శ్రీహరికోట **నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం **సీఎంఎస్-03** ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు.

మిగతా 2లో.

## పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

- హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

**నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు.

మిగతా 2లో.



## మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

- ఈనెల 4న కృష్ణా జిల్లాలో మాజీ సీఎం పర్యటన
- పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నంలో పర్యటించనున్న జగన్
- దెబ్బతిన్న పంటల పరిశీలన
- ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యమని వెల్లడి

**నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**
వైసీపీ అధినేత జగన్ మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నవంబర్ 4వ తేదీ మంగళవారం ఆయన కృష్ణా జిల్లాలో పర్యటించి, పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించనున్నారు.

మిగతా 2లో.



# మన మహిళలు విశ్వవిజేతలు

**ముంబయి**

ఐసీసీ మహిళల వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీ మన సొంతమైంది. గ్రూప్ దశలో మిశ్రమ ప్రదర్శనతో కంగారు పెట్టినా.. సెమీఫైనల్లో అసమాన రీతిలో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్ ఆదివారం ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన టైటిల్ పోరులోనూ అదరగొట్టింది. బ్యాట్, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ దక్షిణాఫ్రికాపై పైచేయి సాధించిన భారత్ తొలిసారి ఐసీసీ ప్రపంచకప్‌ను ముద్దాడింది. స్పిన్నర్లు దీప్తి శర్మ (5/39), షెఫాలీ వర్మ (2/36) కలిసి ఏడు వికెట్లతో మాయాజాలం సృష్టించగా 299 పరుగుల భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా 246 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ లారా వోల్వార్ట్ (101, 98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో ఒంటరి పోరాటం చేసినా.. మరో ఎండ్ నుంచి సరైన సహకారం దక్కలేదు. టజ్మిన్ బ్రిట్స్ (23), సునె లుస్ (25), అనెరి డెర్క్‌సెన్ (35)లు మంచి ఆరంభాలను సద్వినియోగం చేసుకోలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగులు చేసింది.

షెఫాలీ వర్మ (87, 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీప్తి శర్మ (58, 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో రాణించారు. స్మృతీ మంధాన (45, 58 బంతుల్లో 8 ఫోర్లు), రిచా ఘోష్ (34, 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్ ఖకా (3/58) మూడు వికెట్లు పడగొట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన షెఫాలీ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. అంతకుముందు, వర్షంతో ఫైనల్ మ్యాచ్ రెండు గంటలు ఆలస్యంగా ఆరంభమైంది. రిజర్వ్ డే అందుబాటులో ఉన్నా.. ఎటువంటి ఓవర్ల కోత లేకుండా ఆదివారమే అంతిమ పోరు ముగిసింది.






## షెఫాలీ, దీప్తి దూకుడు

వర్షం ప్రభావిత మ్యాచ్‌లో టాస్ నెగ్గిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పిచ్‌పై తేమ, పదునైన పేస్‌తో ఆరంభంలో వికెట్లు ఆశించిన సఫారీలకు ఓపెనర్లు షెఫాలీ వర్మ (87), స్మృతీ మంధాన (45) చెక్ పెట్టారు. సావధానంగా ఆడిన ఓపెనర్లు పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 64 పరుగులు జోడించారు. మంధాన, షెఫాలీ మెరవటంతో తొలి వికెట్‌కు భారత్ 104 పరుగులతో అదిరే ఆరంభం అందుకుంది. అర్ధ సెంచరీ ముంగిట స్మృతీ నిష్క్రమించినా.. షెఫాలీ జోరు తగ్గలేదు. 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 బంతుల్లోనే అర్ధ శతకం సాధించింది. సెమీస్ స్టార్ జెమీమా రొడ్రిగ్స్ (24)తో కలిసి షెఫాలీ మరో 62 పరుగుల భాగస్వామ్యంలో మెరిసింది. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో మెరిసిన షెఫాలీ వన్డేల్లో కెరీర్ ఉత్తమ స్కోరు సాధించింది. 166/1తో భారీ స్కోరు దిశగా సాగుతున్న భారత్‌ను ఖకా నిలువరించింది. వరుసగా షెఫాలీ, జెమీమా రొడ్రిగ్స్‌ను సాగనంపి సఫారీలను రేసులోకి తెచ్చింది. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ (20) సహా ఆల్‌రౌండర్ ఆమన్‌జోత్ కౌర్ (12) అంచనాలను అందుకోలేదు.

ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58), వికెట్ కీపర్ రిచా ఘోష్ (34) ఆఖర్లో భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. సహజశైలిలో నెమ్మదిగా ఆడిన దీప్తి వికెట్ల మధ్య చురుగ్గా పరుగులు తీసింది. 2 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 53 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించింది. రిచా ఘోష్ కాస్త వేగంగా ఆడింది. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధనాధన్ షో చూపించింది. దీంతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు చేసింది. మిడిల్‌లో (11-40 ఓవర్లు) 4 వికెట్లకు 165 పరుగులు చేసిన భారత్.. ఆఖరు పది ఓవర్లలో 3 వికెట్లకు 69 పరుగులు సాధించింది. ఆరంభంలో షెఫాలీ, మంధాన%ా% ఆఖర్లో దీప్తి శర్మ, రిచా ఘోష్‌లు బాధ్యతాయుత ఇన్నింగ్స్‌లు ఆడారు. సఫారీ బౌలర్లలో ఖకా (3/58) మూడు వికెట్లతో రాణించింది.

## లారా పోరాటం వృథా




ప్రపంచకప్ ఫైనల్. సఫారీ లక్ష్యం 299 పరుగులు. డివై పాటిల్ స్టేడియం బ్యాటింగ్‌కు అనుకూలం. అయినా, టైటిల్ పోరు ఒత్తిడిలో ఛేదన అంత సులువు కాదు. ఓపెనర్లు లారా వోల్వార్ట్ (101), టజ్మిన్ బ్రిట్స్ (23) చక్కటి భాగస్వామ్యం అందించారు. తొలి వికెట్‌కు ఓపెనర్లు 52 పరుగులు జోడించారు. వికెట్ల మధ్య పరుగులో సమన్వయ లోపంతో బ్రిట్స్ రనౌట్‌గా నిష్క్రమించింది. పవర్‌ప్లే ఆఖరు ఓవర్లో భారత్ బ్రేక్ సాధించింది. ఆ తర్వాత శ్రీ చరణి మాయ చేసింది. ప్రమాదకర అన్నెకె బాచ్ (0)ను ఎల్బీగా అవుట్ చేసింది. దీంతో 62/2తో దక్షిణాఫ్రికా ఒత్తిడిలో పడింది.ఓపెనర్ లారా వోల్వార్ట్ ఓ ఎండ్‌లో నిలబడింది. దూకుడుగా ఆడుతూ రన్‌రేట్‌ను నియంత్రణలో ఉంచింది. సునె లుస్ (25), లారా జోడీ మూడో వికెట్‌కు 51 బంతుల్లో 52 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇక్కడే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ మంత్రాంగం పని చేసింది.పార్ట్‌టైమ్ స్పిన్నర్ షెఫాలీ వర్మ చేతికి బంతిని ఇచ్చిన హర్మన్‌కౌర్.. వరుస ఓవర్లలో వికెట్లు రాబట్టుకుంది. లుస్ రిటర్న్ క్యాచ్‌తో నిష్క్రమించగా.. మారిజానె కాప్ (4) లెగ్‌సైడ్ షాట్‌కు వెళ్లి వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చింది. షెఫాలీ వరుస ఓవర్ల వికెట్లు దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బకొట్టింది. అనెరి డిర్క్‌సెన్ (35), లారా ఆరో వికెట్‌కు 61 పరుగులు జోడించి సఫారీ శిబిరంలో ఆశలు రేపారు. 7 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 45 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన లారా.. 11 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 96 బంతుల్లో సెంచరీ సాధించింది. రాధ ఓవర్లో వరుస సిక్సర్లతో చెలరేగిన డెర్క్‌సెన్.. భారత్‌ను ఒత్తిడికి గురి చేసింది. దీప్తి శర్మ మాయాజాలంతో డెర్క్‌సెన్ సహా జాఫ్టా, ట్రయాన్‌లు పెవిలియన్‌కు చేరారు. సెంచరీ తర్వాత లారా సైతం వికెట్ కోల్పోవటంతో సఫారీ ఆశలు ఆవిరయ్యాయి. 45.3 ఓవర్లలో దక్షిణాఫ్రికా 246 పరుగులకు ఆలౌటైంది. 52 పరుగుల తేడాతో భారత్ చారిత్రక విజయం సాధించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ (5/39) ఐదు వికెట్లతో మాయ చేయగా.. షెఫాలీ వర్మ (2/36) కీలక వికెట్లతో ఆకట్టుకుంది.

## స్కోరు వివరాలు

**భారత్ ఇన్నింగ్స్ :** స్మృతీ మంధాన (సి) జఫ్టా (బి) ట్రయాన్ 45, షెఫాలీ వర్మ (సి) లుస్ (బి) ఖకా 87, జెమీమా రొడ్రిగ్స్ (సి) వొల్వోర్ట్ (బి) ఖకా 24, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి) మలబా 20, దీప్తి శర్మ (రనౌట్) 58, ఆమన్‌జోత్ కౌర్ (సి,బి) డిక్లర్క్ 12, రిచా ఘోష్ (సి) డెర్క్‌సెన్ (బి) ఖకా 34, రాధ నాటౌట్ 3, ఎక్స్‌ట్రాలు : 15, మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్లకు) 298.

వికెట్ల పతనం : 1-104, 2-166, 3-171, 4-223, 5-245, 6-292, 7-298.

బౌలింగ్ : మారిజానె కాప్ 10-1-59-0, అయబోంగ ఖకా 9-0-58-3, మలబా 10-0-47-1, నదినె డిక్లర్క్ 9-0-52-1, సునె లుస్ 5-0-34-0, చోలె ట్రయాన్ 7-0-46-1.

**దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ :** లారా వోల్వార్ట్ (బి) ఆమన్‌జోత్ (బి) దీప్తి 101, టజ్మిన్ బ్రిట్స్ (రనౌట్) 23, బాచ్ (ఎల్బీ) శ్రీచరణి 0, సునె లుస్ (సి,బి) షెఫాలీ వర్మ 25, మరిజానె కాప్ (సి) ఘోష్ (బి) షెఫాలీ వర్మ 4, సినాలో జాఫ్టా (సి) రాధ (బి) దీప్తి 16, అనెరి డెర్క్‌సెన్ (బి) దీప్తి 35, ట్రయాన్ (ఎల్బీ) దీప్తి 9, నదినె (సి) హర్మన్‌ప్రీత్ (బి) దీప్తి 18, ఖకా (రనౌట్) 1, మలబా నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 14, మొత్తం : (45.3 ఓవర్లలో ఆలౌట్) 246.

**వికెట్ల పతనం :** 1-51, 2-62, 3-114, 4-123, 5-148, 6-209, 7-220, 8-221, 9-246, 10-246.

**బౌలింగ్ :** రేణుక సింగ్ 8-0-28-0, క్రాంతి గౌడ్ 3-0-16-0, ఆమన్‌జోత్ కౌర్ 4-0-34-0, దీప్తి శర్మ 9.3-0-39-5, శ్రీ చరణి 9-0-48-1, రాధ యాదవ్ 5-0-45-0, షెఫాలీ వర్మ 7-0-36-2.

# మొంథా తుపాను బాధితులను పరామర్శించనున్న వైఎస్ జగన్

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ పర్యటనలో భాగంగా ఆయన పెనమలూరు, పామర్రు, పెదన, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని గ్రామాలను సందర్శిస్తారు. తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలకు సంఘీభావం తెలిపేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా పెదన, మచిలీపట్నంలో క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడనున్నారు.

జగన్ పర్యటన వివరాలను మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలులకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు కుదేలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని వారు విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఉచిత పంటల బీమా వంటి కీలక పథకాలను రద్దు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.

ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో పరిహారం అందించే విధానానికి ప్రస్తుత ప్రభుత్వం స్వస్తి పలికిందని వారు దుయ్యబట్టారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో 16 సార్లు అల్పపీడనాలు, తుపానులు సంభవించినా రైతులకు సరైన సహాయం అందలేదని పేర్కొన్నారు. సుమారు రూ.600 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు), ఈ-క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేసిందని వారు ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శలు గుప్పించారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మొంథా తుపాను రైతుల నడ్డి విరిచిందని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ గానీ, కార్యాచరణ గానీ లేకపోవడంతో రైతులకు భరోసా కల్పించేందుకే జగన్ ఈ పర్యటన చేపడుతున్నారని పేర్ని నాని, తలశిల రఘురాం వివరించారు. రైతుల పక్షాన నిలబడి, వారి గళాన్ని బలంగా వినిపించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా వారికి న్యాయం జరిగేలా చూడటమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారికి తక్షణ సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# సీఎంఎస్-03 గ్రాండ్ సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్, **సీఎంఎస్-03** -03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు.ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు.సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

# రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్ -ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి

. జోధ్‌పూర్ **నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**

రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్-డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు




భావిస్తున్నారు.ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదు

**(మొదటి పేజీ తరువాయి)**

హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

పేదల పైనే హైడ్రా ప్రతాపం..

ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని ఎందుకు కూల్చలేదని కేటీఆర్ హైడ్రా చీఫ్ ను నిలదీశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన మంత్రి వివేక్ ఇల్లు కూల్చే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చకుండా, ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే సమయం ఇచ్చిందని విమర్శించారు. గాజులరామారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థలం జోలికి వెళ్లలేదు కానీ అదే గాజులరామారంలో పేదల ఇళ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి)**

తొలుత ఆయన అనుచరుడైన రామును విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, హైడ్రామా నడుమ జోగి రమేశ్‌ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. వారికి అభివాదం చేస్తూనే జోగి రమేశ్ పోలీసు వాహనంలోకి ఎక్కారు.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే జోగి రమేశ్‌ను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. జోగి రమేశ్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. ఈ వాంగ్మూలాన్ని కీలక ఆధారంగా తీసుకుని సిట్ అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు.అయితే, ఈ ఆరోపణలను జోగి రమేశ్ మొదటి నుంచి ఖండిస్తున్నారు. ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన గతంలోనే స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగానే తనను ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అరెస్టు కావడంతో ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
సోమవారం 3 నవంబర్ 2025

# విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

### భారత హాకీ చరిత్ర -పద్మభూషణ్ ధ్యాన్ చంద్ ప్రాముఖ్యత అంశంపై

### నంద్యాల ప్రాంత హై స్కూల్ విద్యార్థులకు

### 4 వ తేది తెలుగులో వ్యాసరచన పోటీలు.

### 6 వ తేదీన ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు.

### -పోటీల వేదిక: రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియం



**నంద్యాల బ్యూరో, నవంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):** భారత జాతీయ హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని, నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో నంద్యాల ప్రాంత హైస్కూల్ విద్యార్థులకు "భారత హాకీ చరిత్ర – హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ప్రాముఖ్యత " అంశంపై 4 వ తేదీ తెలుగులో వ్యాసరచన పోటీలు, 6 వ తేదీ అదే అంశంపై ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని పోటీల నిర్వాహకులు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవికృష్ణ,హాకీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు చాణక్య రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు పోటీలు జరిగే సమయంలో నేరుగా వచ్చి పాల్గొనవచ్చు అన్నారు. రెండు విభాగాలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు రెండు స్పెషల్ జ్యూరీ బహుమతులను ఎంపిక చేసి,నవంబర్ 7వ తేదీ ఎస్పీజీ స్కూల్ మైదానంలో జరిగే భారత హాకీ శతాబ్ది ఉత్సవంలో, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు,పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

### ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో నగదు బహుమతులు

### చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ -నిరంతర సాధన విజయానికి సోపానం: డాక్టర్ సహదేవుడు.





నంద్యాల బ్యూరో, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల జిల్లా చెస్ సంఘం,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో ఆదివారం స్థానిక ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియంలో జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్ ఆత్మకూరు సుదర్శనం శెట్టి, ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. క్రీడలలో నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి, డాక్టర్ గెలివి సహదేవుడు చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ వెంకటరావు, లయన్స్ క్లబ్ సభ్యులు మేడం చంద్రశేఖర్, గెలివి శ్రీకాంత్,ఆర్బిటర్ సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణ చక్రవర్తి, 150 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ,నేరనియంత్రణే లక్ష్యం

## నంద్యాల,ఆత్మకూరు సబ్ డివిజన్ లలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### అనుమానిత ప్రాంతాలు, రౌడి షీటర్ల అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృత సోదాలు

### సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటర్ సైకిల్లు ఒక స్కోడా కారు స్వాధీనం

### పోలీస్ సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి





**నంద్యాల క్రైం, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రత పరిరక్షణ, నేర నియంతరణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల, ఆత్మకూరు సబ్ డివిజన్ లలో 3 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనగర్, ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగల్ రెడ్డి నగర్, కురుకుంద గ్రామం, బ్రాహ్మణకోట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతానకోట గ్రామం నందు కార్టెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేరచరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని13 మోటార్ సైకిల్లు ఒక స్కోడా కారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం ప్రజలను సమావేశపరచి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరంచనిచో జరిగే ప్రమాదములు, ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి రవాణా చేయడంవలన కలుగు ప్రమాదములు, ఓవర్ స్పీడ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనము యొక్క ఆర్.సి, ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత, సైబర్ క్రైమ్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, గ్రామ పట్టణాలలో సీసీ కెమెరాల ప్రాధాన్యత మొదలగు అంశాలతో పాటు దయల్ 112 కాల్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

# మార్కెట్లో ముగ్గురి పై చర్యలు తీసుకోండి



**ఎమ్మిగనూరు, నవంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్) :** వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కి రాసుకున్న వినతి పత్రం అటెండర్ షేక్ బషీర్ అహ్మద్ కి వినత పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్లో అన్న క్రేజీగా కమిషనర్ ఏజెంట్గా చలామనవుతున్న డాక్టర్ నాగరాజు మార్కెట్ యార్డ్ మెయిన్ గేటు ముందర నిలబడి ఆటో డ్రైవర్లకు బోలో డ్రైవర్లకు మామూలు ఇస్తూ 30 రూపాయలు నుంచి ఒక బస్తాకు 40 రూపాయల వరకు మామూలు ఇస్తూ బంధువులని మా చుట్టాలనే మా ఫ్రెండ్ అని అంటూ గేటు ముందు నుంచి వచ్చే సరుకును ఆయన అంగడి దగ్గర తరలించుకొని రైతులను నట్టేట ముదుస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు కాబట్టి ఆయనతోపాటు అన్నాత్రేజ్ కమిషన్ ఏజెంట్లు ఇద్దరు ముగ్గురు ఉన్నారు మరి ఎమ్మిగనూరు మార్కెట్లో 300 మంది పైగా కమిషన్ ఏజెంట్లు ఉండగా ఎవరు కూడా మెయిన్ గేట్ దగ్గర లేకుండా ఉంటారు ఈ ముగ్గురు మాత్రమే మార్కెట్ గేటు దగ్గర ఉండి వచ్చే సరుకులు తరలించుకుంటారు వెంటనే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా కమిషన్ ఏజెంట్లు తక్కువ ఇస్తున్నారు ఆ తక్కువ పట్టి పైన అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయవలసిన కోరుచున్నాము అదే విధంగా దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులకు భోజనము ఏర్పాటు చేయాలని మరియు త్రాగునీరు ఏర్పాటు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం ఈ యొక్క కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి సత్తన్న ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బాలరాజు ఐ ఎఫ్ టి యు ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి బాబు రైతులు మహదేవప్ప కే రాజు టీ మధుసూదన్ హనుమంతు రంగన్న ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 03న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 03న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

### జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

### నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి





**నంద్యాల క్రైం, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# శభాష్ శ్యామ్ శ్రీనిత్ రెడ్డి

### విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

### మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి శ్రీనిత్ రెడ్డి



**అనంతపురం రాప్తాడు, నవంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):** "భారత రాజ్యాంగం" అంశంపై వక్తృత్వం, వ్యాసరచన పోటీలను రాప్తాడు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు.ఈ పోటీలు రాప్తాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో జరిగాయి. ఇందులో ఆరు మండలాల విద్యార్థులు పాల్గొనగా.. ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు తిరిగి క్విజ్ పోటీలు నిర్వహించారు. స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డి ప్రథమ స్థానం పొందారు.దీంతో మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యారు. ఆదర్శ పాఠశాల విద్యార్థితో పాటు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు.అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డిని, ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. అనంతరం విద్యార్థిని,ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈనెల 26న జరగబోయే మాక్ అసెంబ్లీలో కూడా ప్రతిభ చూపి,రాప్తాడు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# గెలుపు సునాయాసం అయినా ఏమాత్రం అలసత్వం వద్దు

### వంద ఓట్లకొక బూత్ స్థాయి ఏజెంట్‌ను పెట్టాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



**హైదరాబాద్, నవంబరు 2** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమేనని, అయినా సరే ఏమాత్రం అలసత్వం చూపవద్దని మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు, పెయిడ్ సర్వేలను ప్రజల్లోకి తీసుకెళుతోందని, వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని దిశానిర్దేశం చేశారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలని.. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరు దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ ఎన్నిక ప్రభుత్వానికి, మంత్రులకు కూడా కీలకమేనని స్పష్టం చేశారు. అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని, మంచి మెజారిటీతో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి ఒక్కో డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున బాధ్యతలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో మంత్రులతో విందు సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కూడా ఇందులో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ప్రచారం, ఇతర కార్యక్రమాలపై సీఎం సమీక్ష జరిపారు. ఆయా డివిజన్లలో ఇన్‌చార్జి మంత్రుల పనితీరు బాగానే ఉందని, పార్టీ విజయం కూడా సునాయాసమేనని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# భక్తులు దేవాలయాలు, నదీ తీర ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబరు 2)**
కార్తీక మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలు, నదీ తీర ప్రాంతాలకు తరలివస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు.
మహిళలు దీపాలు వెలిగించి కార్తీక దీపాలను నదులు, కెసి కెనాల్ లలో వదిలే సమయంలో, అలాగే నదీ తీరాల్లో స్నానాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. చిన్న పిల్లలతో వచ్చే కుటుంబాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని ఓర్వకల్ శ్రీ కాల్వబుగ్గ రామేశ్వర శివాలయం, శ్రీ బ్రహ్మగుండేశ్వరం శివాలయం, నందవరం పీఎస్ పరిధిలోని గురజాల శివాలయం ప్రాంతాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు సహనం, అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు.పోలీసుల సూచనలు ప్రజల రక్షణ కోసం మాత్రమేనని, భక్తులందరూ వాటిని పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

### నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబరు 2)**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## ఓట్ చోర్ - గద్దె చోడ్ ఉద్యమంలో 27,500 సంతకాలు సేకరణ

### ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా జరిగిన రాజకీయ ద్రోహంపై కాంగ్రెస్ ఆగ్రహం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 2)**
ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా జరిగిన రాజకీయ ద్రోహాన్ని, ఓటు హక్కును అవమానపరిచిన చర్యలను వ్యతిరేకిస్తూ పత్తికొండ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన "ఓట్ చోర్ - గద్దె చోడ్" కార్యక్రమంలో భాగంగా 27,500 సంతకాలు సేకరించబడినాయి అని పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తెలిపారు.ఈ సంతకాలను నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానీ భాష సమక్షంలో అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ జిల్లా కార్యాలయానికి అందజేశారు.
ఈ సందర్భంగా అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ "ఈ ఉద్యమం ప్రజల ఆగ్రహానికి ప్రతిరూపం. ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసిన నాయకులపై ఇది ప్రజాస్వామ్య సమాధానం," అని పేర్కొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, అవినీతి మరియు రాజకీయ ద్రోహం పై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.పత్తికొండ నియోజకవర్గ ప్రజలు, యువత మరియు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ఇచ్చిన అద్భుతమైన సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నటికీ ప్రజల గుండెల్లో బివి జీవిస్తారు

### - ఘనంగా బివి మోహన్ రెడ్డి జయంతి వేడుకలు



**ఎమ్మిగనూరు, నవంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలో దివంగత మాజీమంత్రి బీవీ. మోహన్ రెడ్డి గారు చేసిన నిస్వార్థ సేవలు, అభివృద్ధి రూపంలో కనబడుతూనే ఉన్నారు. బీవీ మోహన్ రెడ్డి అనే మహా నాయకుడు ఎన్నటికీ చనిపోడు. ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల హృదయాల్లో ఎప్పటికీ బ్రతికే ఉంటారు అని ఆయన తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు అన్నారు. ఆదివారం బీవీ. మోహన్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు. బీవీ మోహన్ రెడ్డి గారి దారిలో పయనం చేసి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీవీ మోహన్ రెడ్డి చేసిన సేవల గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### ఆర్. కృష్ణయ్య -జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం కర్నూలులో ఘనంగా

### బీసీ డిమాండ్ల సాధనకు జేపీసీ ఏర్పాటు-బీసీ భవన నిర్మాణానికి కోటి రూపాయల విరాళం ప్రకటించిన ఆర్. కృష్ణయ్య



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 2)**
కర్నూలు నగరంలోని స్థానిక లేపాక్షి హెూటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య , ఎంపీ బస్తిపాటి నాగరాజు డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్, స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ, నక్కల మిట్ట శ్రీనివాసులు, రాంబాబు, కుమ్మరి రామకృష్ణ, వివిధ బీస కులసంఘాల నాయకులుపాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య , ఎంపీ బస్తిపాటి నాగరాజు, బీసీ నాయకులు మాట్లాడుతూ బిసి కుల సంఘాలు మరియు బీసీ సంఘాల నాయకులను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసి వారి ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసి బీస సమస్యలను విన్నవించడానికి పెద్ద ఎత్తున కార్యచరణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని త్వరలో కలిసి బీసీల డిమాండ్ల సాధనకై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ బిల్లు ప్రధాని మోడీ వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. బిసిల డిమాండ్లు బీసీల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు చరిత్రలో నిలిచిపోయే విధంగా చారిత్రాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత ప్రభుత్వాలు జనాభా గణనలో కులగణన చేపట్టాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదు. కానీ బిజెపి ప్రభుత్వం జనాభా గణనలో కులగణన చేయాలని చారిత్రాత్మకంమైన నిర్ణయం తీసుకుంది. ఇదొక చరిత్ర ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుంది. ఎన్నోసార్లు వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాము. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా 4 డిమాండ్లను పరిష్కరించింది. జాతీయ బిసి కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హెూదా, కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. జనగణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివిధ వృత్తుల వారికి 90కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకొంది. జీవోలు జారీ చేశారు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటాఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి ఉద్యమం జరగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది.

బీసీ డిమాండ్స్:-
పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.
కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యేకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.
ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సియాక్టు"ను పార్లమెంట్ లో తీసుకరావాలి.
రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కుపెంచాలి
బీసీల తలసరి ఆదాయం 8 లక్షల ఉంది దానిని 15 లక్షలకు పెంచాలి.

## భక్తులతో కిక్కిరిసిపోయాయిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి ఆలయం

### కార్తీక మాస పౌర్ణమి 5న సంతానం లేనివారికి ఒడి బియ్యం కార్యక్రమం.

### ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం.ప్రతినిధి నవంబర్,2 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాస ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు.
అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సర్వ మంగళకర మాసమైన కార్తీక మాసమును పురస్కరించుకుని కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప, శివ స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన వేలాదిమంది స్వామివారి భక్తులకు దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి క్షేత్రంలో కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5 బుధవారం రోజున సంతానం లేనటువంటి వాళ్లకి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత ఏడు సంవత్సరాలుగా ఆలయ అర్చకులు కంపమల్ల నాగ పుల్లయ్య శర్మ, కంపమల్ల వీరయ్యశర్మ మరియు కంపమల్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఒడి బియ్యం పోయించుకోనే మహిళలు కుట్టినటువంటి బ్లౌజ్ ఒకటి, శారీ, పెట్టికోట్ ఒకటి, రంగు నలుపు తెలుపు లేకుండా తీసుకొని ఉదయం 8 గం,నుంచి మధ్యాహ్నం 2 గం, లోపు వచ్చి ఒడి బియ్యం కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నాము.

# మైనార్టీ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

## ఆల్ మేవా సంఘం



**కర్నూల్ జడ్పీ, నవంబర్ 02, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మైనార్టీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ) ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఉదయం కర్నూలు ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆల్ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఇంజనీర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి ఆయా జిల్లాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భముగా ఆల్ మేవా సంఘం ఏర్పడి 25సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భముగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన భూమిక వహించిన సంఘాల ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రతినిధులు ఫారుక్ అహ్మద్ ఫక్రుద్దీన్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ దంతోపాటు సమాజంలోని మైనార్టీలలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అవగాహన కల్పించడం ఆల్మేవ ఉద్దేశమని తెలిపారు. ప్రధానంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు షేక్ షా వలి మాట్లాడుతూ అర్హులైన మైనార్టీ ఉద్యోగులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా అవకాశాలు కల్పించాలని, ఉద్యోగ అవకాశాలలో బీసీఈ క్యాటగిరి ద్వారా నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. ఉర్దూ అకాడమీ మైనార్టీ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సీనియార్టీని గుర్తించి వారికి శాశ్వత ప్రతిపాదికన ఉద్యోగస్తులుగా నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆల్మేవ సంఘానికి గుర్తింపు కల్పించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే సంఘం కార్యాలయ నిర్మాణానికి అమరావతిలో 500 గజాల స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించాలని, ప్రధానమంత్రి 15 సూత్రాల పథకాన్ని అన్ని జిల్లాలలో అమలు చేయాలన్నారు. ముస్లిం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మైనార్టీ స్టడీ సర్కిల్ లేని జిల్లాలలో ఏర్పాటు చేయాలని, మైనార్టీ విద్యార్థుల కోసం ఒకేషనల్ కోర్స్ నాక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఉర్దూ భాష కొరకు కృషి చేయాలని, మైనార్టీ సమాజం అభివృద్ధికి అర్హులకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసే విషయంలో ప్రత్యేకంగా మైనార్టీ నిధులను అధికంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆల్ మేవా సంఘం అధ్యక్షులు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి అంజాద్, అసోసియేట్ ప్రెసిడెంట్లు ఫక్రుద్దీన్ ,యూనిస్, కర్నూలు జిల్లా కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



### కాశీబుగ్గ తొక్కిసలాటలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని

## కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించిన వైఎస్ఆర్సిపి పాణ్యం మాజీ ఎమ్మెల్యే






**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)** శ్రీకాకుళం జిల్లా కాశి బుగ్గ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట లో మరణించిన తొమ్మిది మంది ఆత్మలకు శాంతి చేకూరాలంటూ ఆదివారం నాడు 33వ వార్డులో నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ. ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో భక్తులకు భద్రత అనేది లేకుండా పోయిందని ఆయన మాట్లాడారు.కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దేవాలయాలలో ఎటువంటి భద్రతలు లేక చాలామంది తొక్కిసలాటలో మరణిస్తుంటే చంద్రబాబు నాయుడు కంటికి కనబడదు అని ఆయన అన్నారు. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు మాత్రం డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రతిపక్షంలో ఉన్నవారు ఎవరైనా మాట్లాడితే వారిపై పోలీస్ అధికారులతో అరెస్టులు చేయిస్తారని ఆయన మండిపడ్డారు. ఒక పక్కనేమో మహిళలు మృతి చెందారని మేము ఆవేదన వ్యక్తం చేస్తుంటే మరోపక్క చంద్రబాబునాయుడు మాత్రం డైవర్షన్ చేస్తూ జోగి రమేష్ ను అరెస్ట్ చేయించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు అని కాటసాని రాంభూపాల్ రెడ్డి మండిపడ్డారు. మరణించిన ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, వార్డులోని మహిళల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కల్లూరు అర్బన్ : 33వ వార్డు పాత కల్లూరు ఊరువాకిలి దగ్గర ప్రభుత్వ వైద్య కళాశాలల

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు : పాణ్యం మాజీ ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటి దగ్గరకు వెళ్లి ప్రజలందరికీ చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు మద్దతు,ఇవ్వాలనిపిలుపునిచ్చారు.కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ తర్వాత ఏడు కళాశాలలు పూర్తి చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చాం. నిర్మాణాలు పూర్తయినా ఎన్నికల కోడ్‌తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేదు.కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే.. లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులు, పార్టీ వాళ్లకు కళాశాలలను హస్తగతం చేయడానికి కుట్ర చేస్తున్నారు. కూటమి నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అవుతుంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరు, కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి అందజేస్తాం.. సీఎం చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంది. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయాలకు అతీతంగా పార్టీలు పాల్గొనాలని కోరుతున్నాను..అందరూ కలిసికట్టుగా ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక స్థానిక కార్పొరేటర్ నరసింహులు ,కల్లూరు అర్బన్ కార్పొరేటర్లు,స్థానిక నాయకులు, వార్డులోని మహిళల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై కేసులు పెట్టించిన చరిత్ర మీది

### ఏరోజైనా పురం సమస్యల మీద అసెంబ్లీలో మాట్లాడారా -అనంత పై వీరశైవ కార్పోరేషన్ ఛైర్మన్ స్వప్న ఆగ్రహం

### దగ్గుపాటి పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి -లేకుంటే మీకు ప్రజలే బుద్ధి చెబుతారన్న స్వప్న




**అనంతపురం రామ్ నగర్, నవంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):** వైసిపి హయాంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు ప్రెస్ మీట్ పెడితే.. అక్రమంగా కేసులు పెట్టించి, జైలుకు పంపాలని చూసిన చరిత్ర మీదని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పై వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆమె మహిళా నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంతో పాటు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై విమర్శలు చేసే అర్హత మీకుందా అని ఆమె నిలదీశారు. 16 నెలల్లోనే అభివృద్ధి అంటే ఏంటో అనంతపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి చేసి చూపిస్తున్నారన్నారు. మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డులపై ప్రస్తావించారని గుర్తు చేశారు. మీరు ఏ రోజైనా ఇలా మాట్లాడారా అని నిలదీశారు.

### కాలనీలు నీట మునిగితే మీరు ఏం సాయం చేశారని

అనంతపురం జిల్లాని హార్టికల్చర్ హబ్ గా చేసిన ఘనత, కరువు సీమకు హంద్రీనీవా నీరు అందించిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా స్పందిస్తున్నారో అందరు చూస్తున్నారన్నారు. మొంథా తుఫాన్ వచ్చిన సమయంలో 76 ఏళ్ల వయసులో కూడా ఆయన నిద్రపోకుండా అహర్నిశలు శ్రమించి.. ఎలాంటి ప్రాణాల నష్టం లేకుండా చేశారన్నారు. నగరంలో 2022లో భారీ వర్షానికి చాలా కాలనీలు నీట మునిగితే మీరు ఏం సాయం చేశారని నిలదీశారు. ఆరోజు మహిళా నేతలుగా మేము బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే కాకుండా ఆహారం, నిత్యవసరాలు అందించామన్నారు.

### కల్తీ మద్యంతో జోగి రమేష్ అరెస్ట్

రేషన్ బియ్యం, కల్తీ మద్యం భూదందాలకు పేటెంట్ మీరేనని విమర్శలు చేశారు. మీ హయాంలో కల్తీ మద్యం తాగి ఎంతో మంది చని పోయారన్న సంగతి మర్చిపోయారా అంటూ నిలదీశారు. జే బ్రాండ్లను తీసుకొచ్చి ఎంతోమంది చావుకు కారణ మయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాల బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చా రన్నారు. కల్తీ మద్యంతో సంబంధాలు ఉన్న జోగి రమేష్ ఇవాళ అరెస్ట్ అయ్యారన్నారు. నగరంలో జరుగుతున్న అరాచకాల గురించి తాము ప్రెస్ మీట్ పెట్టాలని చూస్తే డీఎస్పీని అక్కడికి పంపించి కేసులు పెట్టించారన్నారు. మా ఆస్తులను దెబ్బతీయాలని చూసారన్నారు. మీ హయాంలో చట్టాలు చుట్టాలుగా పని చేశాయన్నారు. ఐటి శాఖ మంత్రిగా నారా లోకేష్ రాష్ట్రం కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడే మీరు టిడ్కో ఇళ్లు మా హయాంలో 70 శాతం పూర్తయితే మిగిలిన 30 శాతాన్ని మీరు ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నారు. జగనన్న లేఔట్లలో ఒక్కరికైనా ఇల్లు కట్టించి ఇచ్చారా అని నిలదీశారు. మీలాగా రెండు నాలుకులు, మూడు నాలుకులు మాకు ఉండవని.. ఇప్పటికైనా అవాక్కులు, చవాక్కులు మానుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంపై, ఎమ్మెల్యే దగ్గుపాటిపై మీరు చేసిన వ్యాఖ్యలను వెనుక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీతో పాటు ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తుల్జాపూర్ స్వప్న హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కంతదేవి, పార్లమెంట్ కార్యదర్శి మహేశ్వరి, నాలుగవ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ కల్పన, 51 డివిజన్ బూత్ ఇంచార్జ్ పద్మావతి, గీత తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథాతుఫాన్ బాధితులకు విశేష సేవలు అందించిన టిడిపి నాయకునికి ఘన సన్మానం




**బండి ఆత్మకూర్. :** మోంథా తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు బండి ఆత్మకూరు మండలం లో కూడా రెండు రోజులు ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురిచి వాగులు వంకలు పొంగి ప్రవహించి జనవాసాలను చుట్టుముట్టడం ఇల్లు లోకి నీళ్లు చేరడం పంట పొలాల తీవ్రనష్ట జరిగింది మండలంలోని చిన్నదేవులాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొరకంచ శంకర్ ఆ గ్రామంలో నీ వరద నీరు ఇండ్లలోకి చేరి రెండు రోజులు ప్రజలందరూ నిరాశ్రయులయి ఆందోళన పరిస్థితుల్లో ఉన్న సమయంలో కొరకంచి శంకర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ట్రాక్టర్ల ద్వారా వరద నీటి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చి గ్రామంలోని ఎస్సీ కాలనీ బీసీ కాలనీ మైనార్టీ కాలనీలను ప్రజలను వర్షం ప్రభావం వరదరాని సురక్షిత ప్రాంతాలైన ఏబీ ఏం చర్చిలో ఎస్సీ కాలనీ వాసులను చేర్చి అదేవిధంగా గ్రామంలోని బీసీలను మైనార్టీలను సురక్షిత ప్రాంతాలో చేర్చి వారికి రెండు రోజులు భోజనాలు ఏర్పాటు చేయడం వారికి అవసరమైన మందులు అందజేయడం వరదల్లోవిశేష కృషి చేసిన గ్రామానికి చెందిన దళితులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొరకంచ శంకర్ ను ఆదివారం ఏ బీ ఎమ్ చర్చిలో సంఘం నాయకులు పొదిలి భాస్కర్, యువాన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివ మాదిగ. నాగన్న నాగరాజు శాంసన్లు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది కష్టకాలంలో ప్రజలను ఆదుకొని సేవలు చేసినందుకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు బాధ్యత కుటుంబాల తరఫున సంఘ నాయకులు తెలిపారు

### ఓర్వకల్లుచెన్నకేశవ స్వామి దేవస్థానం ఛైర్మన్ ప్రమాణస్వీకారంలో

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే





**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు ఓర్వకల్ గ్రామ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ ప్రమాణస్వీకారంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు.చరితా రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్– జి.నాగముని లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్– జి.నాగముని , అధికారులు చెన్నకేశవస్వామి దేవస్థానం పాలగమండలి చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింద, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నాయకులు బాపనపల్లె నాగిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సుధాకరయ్యా, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అందరు పాల్గొని, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది

## హుసేనాపురం సచివాలయానికి భారత సివిల్ సర్వీసుల అధికారుల బృందం సందర్శనం



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు,5మంది భారత సివిల్ సర్వీసుల అధికారుల బృందం ఓర్వకల్ మండలం హుసేనాపురం సచివాలయం చేరుకున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి అధికారులతో సమావేశమై గ్రామ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, %APO, APM%, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పొదుపు భవనంలో %SHG% గ్రూప్ లీడర్లతో సమావేశమై వారి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సాయంత్రం గ్రామ వీధుల్లో పర్యటించి మహిళలు రూపొందించిన సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్‌లను పరిశీలించారు.



## అక్రమంగా జింక మాంసం అమ్మకం?

### అటవీ అధికారుల అదుపులో నిందితులు

**నంద్యాల నవంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్) :** ఆత్మకూరు అటవీ పరిధిలో కొందరు దుండగులు జింకను వేటాడి అక్రమంగా మాంసమును విక్రయించినట్లు సమాచారం.వెలుగోడు సమీపంలో ఈ ఘటన జరిగినట్లు మండలంలో సంచలనం అయింది .జింక మాంసాన్ని విక్రయించిన నిందితులలో ఒకరిని అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి.మరొక నిందితుడు కోసం అటవీ శాఖ సిబ్బంది నందికొట్కూరుకు వెళ్లినట్లు సమాచారం.పూర్తి వివరాలను సోమవారం అటవీ శాఖ సిబ్బంది వెల్లడిస్తారని సమాచారం.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 ( రిపబ్లిక్ న్యూస్ )** ఆదివారం నిజాంపేట మండలం కల్వకుంట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 18,600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట ఎస్సీ హాస్టల్లో పని మనుషులుగా మారిన విద్యార్థులు





**ఆందోల్ ప్రతినిధి నవంబరు 2( రిపబ్లిక్ న్యూస్)** జోగిపేట ఎస్సీ హాస్టల్లో సాయంత్రం హాస్టల్ సిబ్బంది ఉన్నప్పటికీ దర్జా గాఎవరు ఏం చేస్తారో ఏమైనా మాకు అండదండలు మా వార్డెన్ ఉన్నాడు అనే అక్కడున్నటువంటి స్టాపు సమెత్తం కుర్చీల మీద కూర్చొని జలసాలు అ డుతున్న దృశ్యం రిపబ్లిక్ న్యూస్ విలేకర్ వెళ్లగావె ఆయన దృష్టికి కనబడడంతో అక్కడున్న స్టాప్ ను నిలదీస్తుండగా మాకు ఏమి తెలియదు అని నిర్లక్ష్యంగా మాట్లాడడం అసలు ఎక్కడి నుంచో విద్యార్థులను చదువు కోసం వివిధ వసతి గృహాలకు పిల్లల్ని చదువుకుంటున్నారు మా పిల్లలు అనే ఉద్దేశంతో వాళ్లు హాస్టల్లో ఏం జరుగుతుందో తెలుసుకోనటువంటి పరిస్థితి ఈ ఇలా ఒకటి కాదు రెండు కాదు వెతుకుతే అనేక సమస్యలు కంటికి కనబడతా ఉంటాయి వెంటనే ఎస్సీ హాస్టల్ వార్డెన్ నర్సింలు గారిని తొలగించి విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని మరి ఎక్కడ ఇలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి

# 20 మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల పట్టణ కేంద్రములో పావనికంటి ఆసుపత్రి మరియు ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గం చెందిన 20 మంది నిరుపేదలకు ఉచిత కంటి శాస్త్ర చికిత్స చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దృష్టి అనేది సృష్టిలో అవసరమని తప్పనిసరి కళ్ళను కాపాడుకోవాలని అన్నారు అనంతరం ఉచిత కండ్లఅద్దాలు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు అడ్వకేట్ శ్రీరాములు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు టీవీ సూర్యం సత్తిరెడ్డి శ్రీరామ్ బిక్షపతి మాజీ కౌన్సిలర్ క్యాదాసు నవీన్ చంద్రమౌళి రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగినిపల్లి తిరుపతి గౌడ్ ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ భావానీ మాత ఉత్సవాలు

## మొక్కులు తిరుచుకున్న గ్రామ ప్రజలు

**యాలాల నవంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**





వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రం లోని భక్తి శ్రద్ధ లతో యాలాల శ్రీ భవానీ అమ్మ వారి ఉత్సవాలు. ఘనంగా జరిగాయి ఆదివారం యాలాల మండల కేంద్రం లోని శ్రీ భావానీ మాత ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మ వారి అభిషేకం, అలంకరణ, హారతి కార్యక్రమాలు జరిగాయి. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం గ్రామం లో ఆడపడచులు బోనాల తో బయలుదేరారు. మరియు రాత్రి అమ్మ వారి ఊరేగింపు, బాణాసంచ,తదితరులు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం నకు గ్రామ ప్రజలు, ఆడపడచులు, పిల్లలు, పెద్దలు, యువకులు, రాజకీయ నాయకులు, అందరూ అమ్మ వారి ఊరేగింపు లో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవీందర్,మాజీ ఉపసర్పంచ్ గొల్ల శ్రీ నివాస్, రాపోల్ రాములు, కుర్వ కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు నాగారం పాండు గౌడ్, సిద్రాల శ్యామ్ ప్రసాద్ యాదప్ప, భాస్కరాచారీ, బాలరాజ్, కిషన్ రావు, పెండ్యాల రాములు, పందలి ప్రభాకర్, అన్నారం రాజు, వేంకటగిరి రాజు గడ్డం శ్రీనివాస్, అనీల్, మహిపాల్, బుర్నపురి నర్సిములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారం కోసం చేపట్టిన 10 రోజుల స్పెషల్ డ్రైవ్ తో సత్ఫలితాలు :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 ( రిపబ్లిక్ న్యూస్)**

భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కరించడానికి జిల్లాలో 22 అక్టోబర్ నుండి 01 నవంబర్ వరకు, 10 రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గడిచిన 10 రోజుల్లో, తాసిల్దార్ ల పరిధిలో 183, ఆర్డీవోల పరిధిలో 661 మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా 168 ఫైల్స్ క్లియర్ చేసి జిల్లా మొత్తం లో 1012 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇదే సమయంలో 1424 ఫైల్స్ తాసిల్దార్లు వాళ్ల



పరిధిలో విచారణ పూర్తి చేసి ఆర్డిఓ లకు పంపడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 76 ఫైలు ఆర్డివోలు అడిషనల్ కలెక్టర్కు మరియు 61 ఫైల్లు అడిషనల్ కలెక్టర్ నుండి కలెక్టర్కు వెళ్లడం జరిగిందని తెలిపారు.

మొత్తం జిల్లాలో ఈ 10 రోజుల వ్యవధిలో సుమారుగా 1012 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించడం, అదేవిధంగా 1561 దరఖాస్తులను పై లెవెల్ కి పంపడం ద్వారా, స్పెషల్ డ్రైవ్ లో మొత్తం 2573 ఫైల్స్ వివిధ స్థాయిలలో క్లియర్ చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సమస్త రెవెన్యూ సిబ్బందిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నింటిని సాధ్యమైనంత త్వరగా నిజాయితీగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.

# వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం







**కోరుట్ల టౌన్, అక్టోబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కోరుట్ల మాజీ మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు - సరోజ దంపతులు కళ్యాణంలో పాల్గొని, భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఆలయ చైర్మన్ కటుకం రాజేశం, ధర్మకర్తలు బర్కం గంగ లక్ష్మీ- నర్సయ్య, గంద్ర వెంకట గోపాల్ రావు, ద్యాగ రాజ రెడ్డి, పోతుగంటి రాజేశం గౌడ్, పిట్టల రమేష్, నూతిపెల్లి మధు, పూజారి వెంకట రమణ, జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం.రాజ మొగిలి, ఇఓ విక్రమ్, పెడివెల్లి నర్సయ్య,.యజ్ఞా చార్యులు మాధవాచార్యులు, గ్రామ పెద్దలు, గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజలు భక్తులు, వివిధ ఆలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి రాయికల్ మండల ప్రజల వినతి






**రాయికల్ పట్టణం,నవంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జనాభా దాదాపు 150000 వరకు ఉన్న ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ కళాశాలకు వెళ్లాలంటే జగిత్యాలు కరీంనగర్ చూసుకునే పరిస్థితి ఉంది పేరుకు మాత్రం రాయికల్ పెద్ద పట్టనమని రాయికల్లో అన్ని వసతి ఉండి కూడా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం లేదు గతంలో రాయికల్ కు సాధన సమితి ద్వారా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు దానికి అధ్యాపకులు లేక సిబ్బంది లేక డిగ్రీ కళాశాలను విశేషం మూసివేసారు దీని కొరకై రాయికల్ ఉన్న నాయకులు పట్టించుకోక ఎంతో మంది విద్యావేత్తలు తయారు చేస్తున్న రాయికల్ ఇలాంటి నాయకులను ఎందుకు ఇచ్చారు అని విద్యార్థులు ప్రజలు బాధపడుతున్నారు ఇప్పటికైనా రాయికల్లో పట్టణ కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీలు వర్గ మత విభేదాలు లేకుండా ఒకరిని ఒకరు దూషించుకోకుండా మంచి కమిటీని వేసి రాయికల్ పట్టణ అభివృద్ధికి కృషి చేసే నాయకుని ఎన్నుకోవాలని మనకు అవసరం అభివృద్ధి ఇందులో ఈ నాయకుడు చేయడు అనే విధంగా లేకుండా అటువంటి నాయకుని తీసుకోవాలని కచ్చితంగా పట్టణాభివృద్ధికి కృషి చేసే వ్యక్తిని తీసుకోవాలి నాకు పని ఉంది అని పోయే వ్యక్తి అవసరం లేదు తప్పనిసరి సమయం కేటాయించి అభివృద్ధి గురించి పాటుపడే నాయకుడే కావాలి మనిషి పుట్టడం చనిపోవడం అంటూ రెండు ఉంటాయి కొందరు సమాజ సేవ చేయాలని మంచి మనసుతో ముందుంటారు కొంతమంది మాత్రం తన సొంత లాభం కొరకు చనిపోయే వరకు వారి కుటుంబం కొరకే ఆలోచించే వ్యక్తి మరొకరు ఉంటారు అది కాకుండా మన రాయికల్ అభివృద్ధి చెందాలంటే మంచి విద్యావేత్త మొర హనుమాన్లు ఏద్దండి బుమారెడ్డి మచ్చ నారాయణ చింతకుంట సాయికుమార్ పడిగిలా రవీందర్ రెడ్డి ఎలిగేటి అనిల్ ఏనుగు మల్లరెడ్డి బిజెపి నాయకులు సామళ్ళ సతీష్ మైనార్టీ నుండి మాజీ మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ సోయల్ లతోకమిటీ వేసి అభివృద్ధి కొరకు వాళ్లకు అప్ప చెప్పాలిసమస్యల వలయంగా మారిన రాయికల్ అభివృద్ధి పేరుకే వాస్తవంగా కానరాని వైనం మూతపడ్డ డిగ్రీ కళాశాలమరుగున పడ్డ ఫైర్ స్టేషన్ అసంపూర్ణ నిర్మాణంతో మిని స్టేడియం

“”మాదిగ కుంట విష జర్వాల కేంద్రం””గా మారిన రాయికల్ పట్టణంలో మరియు మండల వ్యాప్తంగా గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు అగ్ని మాపక కేంద్రం ఏర్పాటుకు అనేకసార్లు ఉద్యమాలు జరిగాయి కానీ హామీలు ఇచ్చిన ప్రభుత్వ అధి నాయకులు స్పందనలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు

వచ్చిపోయే డిగ్రీ కాలేజ్

రాయికల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోరుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో ఉద్యమాలు నిర్వహించగా ఆనాటి ఎంపీ కల్వకుంట్ల కవిత హామీతో డిగ్రీ కళాశాల ఏర్పాటు కాగ సరైన నిర్వహన సిబ్బందిని ఆధ్యపకుల నియమకం లో జాప్యం వహించడంతో ఆనాడు కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల జీవితం అగమ్య గోచనంగా మారడంతో వారు ఇతర కళాశాలలో చేరడం జరిగింది, అప్పటినుండి నేటి ప్రభుత్వంలో కీలకంగా పనిచేస్తున్నారు జగిత్యాల నియోజకవర్గ మ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాయకులు హామీ ఇచ్చిన అప్పటికి ఎలాంటి స్పందన రాలేదు ప్రస్తుతానికి రాయికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లాగిన్ యాక్టివ్ గా ఉండడం శుభ పరిణామం కాగా ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల పున రుద్ధరించవలసింది గా విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధన సమితి సభ్యులు కోరుతున్నారు

అగ్నిమాపక కేంద్రం కొరకు అనేక సంవత్సరాలుగా ఏర్పాటు కోరుతూ ఉద్యమాలు నిర్వహించడం జరిగింది అయినప్పటి నుండి ప్రభుత్వం పట్టించుకోలేదు ఈ ఉద్యమాలతో పక్కన ఉన్న మండలాలకు మేలు జరిగి అక్కడ అగ్నిమాపక కేంద్ర లు ప్రారంభం కాగ రాయికల్ లో మాత్రం అగ్నిమాపక కేంద్రం ఏర్పా టు చేయడంలో రాజకీయ నాయకులుపూర్తి జాప్యంతో వ్యవహరిస్తున్నారు నాయకుల ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజ ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి క్రీడల అభివృద్ధికి మినీ స్టేడియం దోహదపడుతుందని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ ఆనాటి ప్రభుత్వానికి లోక్ సత్తా ద్వార వినతి వెళ్లడంతో ఆనాటి నాయకులు సహకారంతో మినీ స్టేడియానికి ప్రభుత్వం నిదులు మంజూరు చేసింది నిర్మాణం 85 శాతం పూర్తికాగా మరికొద్ది నిర్మాణం కు నిధులు లేకపోవడంతో సంపూర్ణంగా ఆగిపోయింది

ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న రాజకీయనాయకులు పట్టణంలో కీలక క్రీడల అభివృద్ధికి దోహదపడాలంటే మినీ స్టేడియానికి నిధులు మంజూరి చేయించేలా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి తగు చర్యలు తీసుకోవాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

# మురికి నీరు చేరి విషపూరితమైన రాయికల్ “”మాదిగ కుంట””

**రాయికల్ పట్టణం,నవంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం నానా ఇబ్బందులు పడుతున్న ఒకటో వార్డు లో గల మాదిగ కుంట లో మురికి నీరు నిలిచి ఉండడంతో దోమలు ఎక్కువై విషయ వలయంగా మారిన మాదిగ కుంట ఇందులో వర్షపు నీరు కాక శివాజీ విగ్రహం నుండి పటేల్ విగ్రహం ద్వారా అంబేద్కర్ విగ్రహం లోపు మురికి నీరు మాదికుంటలో చేరడంతో కుంట విషపూరిత చెట్లు మొలవాడం మురికినీరుతో నిండుకొని దోమలు జమై ఆ వార్డు మొత్తం దోమల బారిన పడుతున్నారు ఈ విషయంలో స్థానిక తాసిల్దార్ కూడా కాలనీ వాసులు తెలిపారు విష వలయంగా మారిన మాదికుంట లో నీరు చేరకుండా చూడాలని స్థానిక తాసిల్దార్ నాగార్జునను కోరిన పట్టించుకోలేదని ప్రజలు ఆరోపించారు మురికినిటితో మాకు రోగాలు జ్వరలు వస్తున్నాయని



కమిషనర్ మనోహర్ గౌడ్ తాసిల్దార్ నాగార్జునకు తెలిపిన ఫలితం మాత్రం శూన్యం పటేల్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సైడ్ డ్రైనేజ్ నిర్మించి అట్టి నీరును మాదికుంటలో కాలువ కుండా ఉండాలని కుంట లో శ్రీరాంసాగర్ నీటిని మళ్లించాలని ఒక సుందరమైన పార్కు ఏర్పడుతుందని రాయికల్ పట్టణ ప్రజలు అంటున్నారు గత రెండు నెల క్రితం మాజీ మంత్రి జీవన్ రెడ్డి రెండు కోట్ల రూపాయలతో మాదిగ కుంట ను అభివృద్ధి చేయాలని మాదికుంట లో చేరిన నీటిని చూసి ఇది విషపూరితమని దీనికి మురికి కాలువ నిర్మాణము శ్రేయస్సు అని పట్టణ మున్సిపల్ కమిషనర్ మనోహర్గౌడ్ కు సూచించారు మాదిగ కుంటలో మురికి నీరు చేరకుండా పెద్ద మురికి కాలువా నిర్మించాలని విష జ్వరాలు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

# నగరంలో మహిళా క్రికెట్ వరల్డ్ కప్ సందడి

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు**

**నగర వాసులతో కలిసి స్వయంగా క్రికెట్ వీక్షించిన ఎమ్మెల్యే**

**మహిళలను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న ఎమ్మెల్యే**




**అనంతపురం క్రీడలు, నవంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):** ముంబై వేదిక జరుగుతున్న మహిళా క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో అనంతపురం నగరంలో సందడి వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలో మూడు చోట్ల ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. నగరవాసులు వీక్షించే విధంగా ఈ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా టవర్ క్లాక్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన స్క్రీన్ ల వద్ద క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మహిళా నేతలు, ఇతర నాయకులు ఎమ్మెల్యే తో కలిసి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. మహిళా క్రికెటర్లు బ్యాటింగ్ చేస్తున్న సమయంలో యువతతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో హుషారుగా కనిపించారు. జాతీయ జెండాలు పట్టుకుని మహిళా క్రికెట్ జట్టుకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారు మహిళలకు ఏ రంగంలో అవకాశం వచ్చినా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారన్నారు. మహిళలు క్రీడారంగంలో కూడా రాణించాలన్నదే మంత్రి నారా లోకేష్ గారి ఉద్దేశం అన్నారు. అందుకే ఆయన స్వయంగా ముంబైకి వెళ్లి కుటుంబ సమేతంగా మ్యాచ్ ను వీక్షిస్తున్నారన్నారు. మహిళా జట్టు వరల్డ్ కప్ సాధిస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభవం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ మహిళా జట్టు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కు చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మ్యాచ్ ను అన్నిచోట్ల ప్రజలు వీక్షించే విధంగా స్క్రీన్ లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## షుగర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**-రాయికల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్**



**రాయికల్ పట్టణం, నవంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే షుగర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారుజగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటిక్యాల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు శిబిరంలో 180 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 42 మంది ని గుర్తించి షుగర్ వ్యాధి వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారునవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కెం తిరుపతి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కనపర్తి శ్రీనివాస్, శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్,ప్రణయ్,గ్రామీణ వైద్యులు లయన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొద్దు నిద్రలో... నిఘా నేత్రం







## నగరంలో యదేచ్ఛగా త్రిబుల్ రైడింగ్

## అలసత్వం వీడని ట్రాఫిక్ పోలీసులు

## నియమాలు పాటించని వాహనదారులు



**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 02, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ద్విచక్ర వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చేస్తున్నారు. అందులో భాగంగా

ఆదివారం నగరంలో ఎటు చూసినా అధిక సంఖ్యలో త్రిబుల్ రైడింగ్ వాహనదారులే కనిపిస్తున్నారు. అందులో భాగంగా ప్రయాణంలో వారు తమ సుగమన ప్రయాణాన్ని మరిచి మొబైల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఓవైపు నిర్లక్ష్య ప్రయాణం, మరోవైపు మొబైల్ ఫోన్ వ్యాపకం. దీంతో గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు తెలిసిన విషయమే.... అయితే వాహనదారులు అధిక సంఖ్యలో నగరంలో మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ ప్రయాణం చేస్తున్నారు. దీంతో తోటి ప్రయాణికులు నరకయాతనకు గురవుతున్నారు. వీటిని నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు ' మొద్దు నిద్ర' లో ఉన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ద్విచక్ర వాహనాదారులపై పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారు. విధులలో పోలీసులు అలసత్వాన్ని వీడలేక పోతున్నారు.సక్రమంగా విధులను నిర్వహించాల్సిన పోలీసులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు.

### నియంత్రించాల్సిన పోలీసులు ఎక్కడ...

ద్విచక్ర వాహనదారులు నగరంలో మొబైల్ వ్యాపకంలో పడి వాహనాలను నడుపుతూ తోటి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు. దీంతో తోటి ప్రయాణికులు భయాందోళనకు గురౌతున్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ తోటి ప్రయాణికులను ప్రమాదాలకు గురిచేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ ప్రయాణం చేయడం సరైనది కాదు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ప్రయాణం చేయడం నేరమే అవుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి.

ఇవేవీ తమకు పట్టనట్లు వాహనదారులు వ్యవహరించడం సరైనది కాదు. మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులపై పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారు. తోటి ప్రయాణికులకు ఇబ్బందులు గురి చేస్తున్నా కూడా ట్రాఫిక్ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

### పని ఒత్తిడితోనే ... విధి నిర్వహణ నిర్లక్ష్యమా...

పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నగరంలో విధులు చేపట్టాల్సి ఉంది. అయితే ఆ విధులు ఒత్తిడితో ఉన్న కారణంగా సక్రమంగా ట్రాఫిక్ పోలీసులు పనిచేయలేక పోతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందులో భాగంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పోలీసులు సంఖ్య తక్కువ ఉండవటంతోనే నగరంలో సక్రమంగా విధి నిర్వహణ నిర్వర్తించలేకపోతున్నారా.... అయితే ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోగా... మొబైల్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ నగరంలో ప్రయాణం చేస్తున్నప్పటికీ కూడా పోలీసులు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా తమకు ఏది పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వాహనదారులపై ఎందుకింత నిర్లక్ష్య వైఖరి అనేది ప్రశ్నార్థకమే... చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ పోలీసులు చోద్యం చూస్తున్నారు.

### చలానాలు సరే .... చర్యలేవి...

ట్రాఫిక్ పోలీసులు నగరంలో విచ్చలవిడిగా ద్విచక్ర వాహనాలను ఆపి వివిధ రూపాలలో చలానాలు విధిస్తుంటారు. చలానాలపై ఉన్న శ్రద్ధ... ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా మొబైల్ ఫోన్లలో డ్రైవింగ్ చేస్తున్న వారిపై ఎందుకు నిఘా ఉంచలేకపోతున్నారో... అర్థం కాని పరిస్థితి నగరంలో ఏర్పడింది. వాహనాలపై చలానాలు విధించే క్రమంలో పోలీసులు గుంపులు గుంపులుగా ఉండి వాహనదారులను ఆపి చలానాలు విధిస్తుంటారే తప్ప.... త్రిబుల్ రైడింగ్ వాహనదారులపై ఎందుకు నిఘా ఉంచలేకపోతున్నారో తెలియాల్సి ఉంది.

యదేచ్ఛగా వాహనదారులు ఒక్కో ద్విచక్ర వాహనంలో ముగ్గురు, నలుగురు ఇలా అధిక సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారు. ప్రమాద వశాత్తు ఏదైనా జరగరాని సంఘటన జరిగితే... ఎవరిది బాధ్యత... మరి... ట్రాఫిక్ పోలీసులు ఎందుకు మొద్దు నిద్ర.లో ఉన్నారు. మొబైల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ పై నగరంలో ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు ఏవి. చలాన్లతో కాలయాపన చేస్తున్నారు తప్ప, నగరంలో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేకపోతున్నారు.

### ఇప్పటికైనా పోలీసుల వైఖరి మారేనా...

మైనర్లు వాహనాలను నడుపుతున్న కూడా నగరంలో పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇష్టాసారంగా డ్రైవింగ్ చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మైనర్లు రోడ్లపై వేగంతో ద్విచక్ర

వాహనాలను నడుపుతున్నారు. అతివేగాన్ని నియంత్రించకుండా ఇష్టం వచ్చినట్లు రోడ్లపై వ్యవహరిస్తున్నారు. తోటి ప్రయాణికులకు భయాందోళనకు గురిచేస్తున్నారు. మైనర్ల చేతిలో ద్విచక్ర వాహనాలు ఉండడంతో ఎలా పడితే అలా రోడ్లపై అతివేగంతో తమ వాహనాలను నడుపుతున్నారు. ఒక చేత్తో మాత్రమే వాహనాన్ని నడుపుతున్నారు మరోచేత్తో ఫోన్ పట్టుకుని మాట్లాడుతున్నారు. వంటి చేత్తో ప్రయాణం సుఖమనమా. ద్విచక్ర వాహన దారులు ఎలా పడితే అలా ఒంటి చేత్తో ప్రయాణం చేసి తోటి ప్రయాణికులను భయాందోళనకు గురి చేస్తున్నారు.అయితే వీటిని నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారు.అందులో భాగంగా త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనదారులు నడిపే వాహనదారులు ఎవరి ధ్యాసలో వారు... ఎవరి వ్యాపకంలో వారు ప్రయాణాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తున్నారు. పరిధి మరచి ప్రయాణం చేస్తున్నారు. రూల్స్ మరిచి మొబైల్ మాట్లాడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. తోటి ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారు. మొబైల్ డ్రైవింగ్ ప్రమాదమే... తెలిసి నిర్లక్ష్యమే... త్రిబుల్ రైడింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న వాహనదారులు, ట్రాఫిక్ నియమ నిబంధనలు మరిచారా.... తెలిసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా... మొబైల్ వ్యాపకంలో పడి తోటి ప్రయాణికులను భయాందోళన గురిచేస్తున్న మొబైల్ ఫోన్ డ్రైవింగ్ వాహనదారుల పై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం. ప్రయాణంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబంలో ఎంత విషాద ఛాయలు అలుముకుంటాయో ఊహించుకొంటేనే ఒళ్ళు గగుర్పాటుకు గురవుతోంది. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు వీటిపై దృష్టి పెట్టి మొబైల్ ఫోన్ డ్రైవింగ్ వాహనాలను, త్రిబుల్ రైడింగ్ వాహనాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.









# డేంజర్ బ్రిడ్జి

## పాతకాలం వంతెనపై ప్రమాదంలో ప్రజలు

## ప్రాణాలు పోతేనే..ప్రజాప్రతినిధులు పట్టించుకుంటారా

## కుందుపై కొన 'సాగుతూ'న్న బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు?







**నంద్యాల బ్యూరో నవంబర్ 2( రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలోని ఎస్సార్ బీసీ రోడ్డు వద్ద గల ప్రభుత్వ తిడ్కో గృహాలు, రాయలు హెూమ్స్, నందమూరి నగర్, వైయస్ నగర్, రాయమాల్పురం గ్రామ ప్రజలు సుమారుగా 30 వేలకు పైగా ప్రజలు నివసిస్తుంటారు .వీరిలో సుమారుగా 15 వేలకు పైగా ప్రజలు తమ జీవనార్థం ప్రతిరోజు దినసరి చర్యలలో భాగంగా పట్టణంలోకి రాకపోకలు సాగిస్తూ ఉంటారు.వీరు అందరూ పట్టణంలోకి రావడానికి కుందూ నదిపై ఉన్న బ్రిటిష్ కాలం నాటి పురాతన బ్రిడ్జిని దాటుకొని రావాల్సి ఉంటుంది. కుందూ నదిపై వరదలు వచ్చినప్పుడు సుమారుగా 15 వేలకు పైగా కుటుంబాలు పట్టణంతో సంబంధాలు తెగిపోతూ ఉంటాయి. దీంతో 2017 లో అప్పటి టిడిపి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నంద్యాల ఉప ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా కుందూ నదిపై నూతన బ్రిడ్జిని సుమారు 90 కోట్ల రూపాయల అంచనాలతో ప్రారంభించారు.2019 సార్వత్రిక ఎన్నికల సమయానికి నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు 50 శాతం వరకు పూర్తి చేశారు.అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో నూతన బ్రిడ్జి నిర్మాణం నత్తనడకన సాగింది.కుందూ నదిపై ఉన్న దశాబ్దాల నాటి పురాతన బ్రిడ్జి రిపేర్లకు నోచుకోపోగా నూతన బ్రిడ్జి నిర్మాణం నిలబడిపోయింది.దీంతో గత ఏడు సంవత్సరములకు పైగా ఈ ప్రాంత ప్రజలు పురాతన బ్రిడ్జి పై రోడ్డు గుంతల మయంగా మారిపోవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీని ప్రస్తుతం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కుందుపై నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేసి తన హామీని నిలబెట్టుకుంటాడని ఈ ప్రాంత ప్రజలు ఆనందపడినారు.కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండు సంవత్సరములు పూర్తి అవుతున్న నూతన బ్రిడ్జి నిర్మాణం కొన సాగుతూ ఉండటంతో ప్రజలకు కుందు పురాతన బ్రిడ్జి గుంతల రోడ్డుపై ప్రయాణం దినదిన గండం గా మారింది.ప్రజాసంఘాలు, ప్రజలు ఎన్నిసార్లు నూతన బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు విన్నవించిన, ప్రజాప్రతినిధులకు కోరిన పట్టించుకున్న పాపాన పోవడం లేదు.దీనికి తోడు మో%శీ%తా తుఫాన్ తాకిడికి భారీ వర్షాల వలన కుందూ నది ఉప్పొంగి పురాతన బ్రిడ్జిపై నీళు ఎక్కి పారినాయి.దీంతో ఈ ప్రాంత ప్రజలకు రెండు రోజులపాటు పట్టణంలోకి రావడానికి అవకాశం లేకుండా పోయింది.బ్రిడ్జిపై వరద నీరు ఎక్కి పారడంతో గుంతలుగా ఉన్న బ్రిడ్జి దారి పూర్తిగా కొట్టుకొని పోయింది.దీంతో అధికారులు అప్పటికప్పుడు తూతూ మంత్రంగా చిన్న కంకర ను గుంతలలో వేసి మమ అనిపించుకున్నారు .నిత్యం కొన్ని వందల వాహనాలు తిరుగుతూ ఉండడంతో అధికారులు వేసిన ఈ కంకర వలన ద్విచక్ర వాహనదారులు కింద పడిపోవడం నిత్యకృతంగా మారిపోయింది .అదృష్టం బాగుండడంతో కిందపడిన వాహనదారులు బ్రిడ్జి పైనే పడిపోయి చిన్న చిన్న గాయాలతో బతికి బట్ట కడుతున్నారు.పురాతన బ్రిడ్జికి సరైన రైలింగ్ కూడా లేదు కింద పడిన వాహనదారులు కుందూ నదిలో పడితే బ్రతికి బట్ట కట్టడం అసాధ్యం.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరి ప్రాణాలు కుందు పాలు కాకముందే పురాతన బ్రిడ్జి పై త్వరగా రోడ్డు వేసి బ్రిడ్జిపై రైలింగ్ను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.కనీసం కూటమి ప్రభుత్వం పాలన ముగిసే లోపల కుందూ నది పై నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




**నిలిచిపోయిన**
**కుందు నూతన బ్రిడ్జి నిర్మాణం**




### అదృష్టం బాగుండడంతో బతికి బయటపడ్డాను - భరత్



ప్రభుత్వం తిడ్కో గృహంలో నివాసం ఉంటున్నాను. వరదలు వచ్చి పోయిన తర్వాత బ్రిడ్జిపై దారి మరింత దారుణంగా తయారయింది. శనివారం సాయంత్రం మోటర్ బైక్ పై వస్తుంటే కంకరపై బైకు అదుభతప్పి రోడ్డుపై పడడంతో గాయాలతో బయటపడిన ప్రాణాలు దక్కాయి.అదృష్టం బాగుండడంతో బతికి బయటపడ్డాను.అధికారులు త్వరగా కుందుపై రోడ్డును బాగు చేసి వంతెనపై రైలింగ్ను ఏర్పాటు చేయాలి.నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే మా ప్రాంత ప్రజలకు ఈ కష్టాలు ఉండవు.



# ఏపీలో క్రికెట్ మేనియా...

## లోకేశ్ పిలుపుతో నియోజకవర్గాల్లో స్క్రీన్స్ ఏర్పాటు



ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా క్రికెట్ ఫీవర్‌తో ఊగిపోతోంది. భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న టైటిల్ పోరును వీక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అభిమానుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో పల్లె నుంచి పట్నం దాకా సందడి వాతావరణం నెలకొంది. ఈ ఉత్సాహాన్ని మరో స్థాయికి తీసుకెళుతూ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) విజయవాడలో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా క్రికెట్ మ్యాచ్ కోసం ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రత్యేకంగా 'ఫ్యాన్ పార్క్'ను ఏర్పాటు చేసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌పై మ్యాచ్ చూసేందుకు నగరవాసులు, క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, "భారత జట్టు ఫైనల్‌కు చేరడం గర్వకారణం. అందులోనూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన క్రీడాకారిణి శ్రీ చరణి ఆడటం మాకు రెట్టింపు సంతోషాన్నిస్తోంది. అభిమానులంతా ఇక్కడికి వచ్చి టీమిండియాకు మద్దతు తెలపాలి" అని కోరారు.మరోవైపు, భారత జట్టు ప్రపంచకప్ గెలవాలని ఆకాంక్షిస్తూ తిరుమలలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు డాలర్స్ దివాకర రెడ్డి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. టీమిండియా మంచి స్కోరు చేసి, వికెట్లు తీసి, దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించాం" అని తెలిపారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాలకు మహానంది దేవస్థానం తరపున పట్టువస్త్రాలు





**మహానంది,నవంబర్ 02, (రిపబ్లిక్ న్యూస్):-** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాలకు మహానంది దేవస్థానం తరుపున ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు.ఆదివారం ఆలయ ఈవో,వేద పండితులు, ప్రధాన అర్చకులతో పాటు బ్రహ్మం గారి మఠానికి వెళ్లి వీరబ్రహ్మేంద్రస్వామికి ఆనవాయితీగా పట్టువస్త్రాలు సమర్పించారు.వీరికి మఠం ప్రతినిధి ఈశ్వరాచారి సాదరంగా స్వాగతం పలికారు.పట్టు వస్త్రాలు సమర్పణ అనంతరం మఠం ప్రతినిధులు ఈవోను సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు.టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



**మహానంది, నవంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)** మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన తిరువాయిపాటి భరత్ (25) అనే వ్యక్తి ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయారని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తిరువాయిపాటి భరత్ అనే వ్యక్తి శుక్రవారం ఇంటి నుండి బయటకు వెళ్లి ఎవరికి చెప్పకుండా వెళ్ళి తిరిగి రాలేదన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇతని ఆచూకీ తెలిసిన యెడల మహానంది ఎస్సై 9121101093 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక సందడి



**మహానంది, నవంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్)** మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక సందడి నెలకొంది. కార్తీక మాసం ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు. స్థానిక కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించుకుంటున్నారు.ధ్వజస్తంభం,నాగుల కట్ట,ఆలయ ప్రాంగణాల భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు.

# తుఫాన్ నష్టంపై త్వరలో నివేదిక



**చోడవరం, నవంబరు 2** జిల్లాలో తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలు, ఆస్తి నష్టంపై అంచనాలు వేస్తున్నారని, త్వరలోనే ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుతో కలిసి భోగాపురం వద్ద శారదా నది గట్లను, రాయపురాజుపేటలో కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శారదా పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించామని, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. తుఫాన్ నష్టానికి సంబంధించి సీఎం చంద్రబాబునాయుడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నివేదికలు తెప్పించుకుంటున్నారని, తుఫాన్ బాధితులకు ఇప్పటికే అత్యసవర సహాయ కార్యక్రమాలు పూర్తయ్యాయని చెప్పారు. రహదారులు, ఇరిగేషన్, ఇతర రంగాలకు సంబంధించి దశలవారీగా మరమ్మతు పనులు చేపడతామని తెలిపారు. నదుల గట్లను పటిష్ఠం చేయాల్సిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా భోగాపురంలో మహిళా రైతులు మంత్రిని కలిసి, నది గట్టుకు కోతకు గురైన ప్రదేశంలో రక్షణ గోడను నిర్మించాలని, లేకపోతే భవిష్యత్తులో గండి పడి తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రక్షణ గోడ ఆవశ్యకతను ఎమ్మెల్యే రాజు కూడా మంత్రికి వివరించారు. రాయపురాజుపేటలో ఎర్రిగెడ్డపై వంతెన, రోడ్డు నిర్మాణం, ఊరగెడ్డపై వంతెన నిర్మాణం చేపడితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com